జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
ఆదివారం | 3 | నవంబర్ | 2024 | పేజీలు : 7

## ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలి

– మంథని లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష



రామగిరి, నవంబర్ 2, ప్రజాజ్యోతి

ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలనీ జిల్లా కలెక్టర్ కోయ.శ్రీహర్ష అన్నారు. శనివారం మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన ఆయన పట్టణంలోని శ్రీరామ్ నగర్ 4 వ వార్డులో ఇంటింటి సర్వే సన్నద్ధతను పరిశీలించారు. ఇంటింటి సర్వే కోసం హౌస్ లిస్టింగ్ పక్కాగా చేపట్టాలని, వేరే బృందాలు సర్వే చేయాల్సి వచ్చిన ఎటువంటి ఇబ్బందులు రాకుండా మ్యాపింగ్ ఉండాలని కలెక్టర్ సూచించారు. ఒక ఇంటిలో రెండు కుటుంబాలు ఉంటే వేర్వేరుగా వివరాలు సేకరించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు, ఎం.సి.హెచ్ కేంద్రం, ప్రభుత్వ ఆసుపత్రి నీ కలెక్టర్ సందర్శించారు. మంథనిలోని మాతా శిశు ఆరోగ్య కేంద్రం కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆయుష్మాన్ భారత్ కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. జనరల్ వార్డ్, ఎక్స్ రే రూమ్ లను కలెక్టర్ పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, తహసిల్దార్ రాజయ్య, మున్సిపల్ కమిషనర్ మనోహర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

- పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న మెడికల్ షాపులు
- నిబంధనలకు విరుద్ధంగా షాపుల నిర్వహణ
- ఫార్మసిస్టు, పిస్క్రిప్షన్ లేకుండానే మందుల విక్రయాలు
- జనరిక్ మందులను అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యాపారులు
- కాలం చెల్లిన మందులను సైతం విక్రయిస్తున్న మెడికల్ షాప్ యజమానులు
- ఇష్టారాజ్యంగా మందుల విక్రయాలు- పట్టించుకోని అధికారులు




## అడ్డగోలుగా...
# మెడి 'కిల్' దందా..

2 లో..

◆ హుజూరాబాద్, ప్రజాజ్యోతి

రోగం నయం అయ్యేందుకు మందులను వాడితే రోగం నయమవుడం మాట అటు ఉంచితే కొత్త రోగాల బారిన పడాల్సి వస్తుంది. కాలం చెల్లిన, శాంపిల్స్ మందులను విక్రయించడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడిన సంఘటనలు కోకొల్లలు. హుజూరాబాద్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మెడికల్ షాపు నిర్వహణ కోసం కచ్చితంగా ఫార్మసిస్టు ఉండాలని నిబంధన ఉన్నప్పటికి ఏ ఒక్క షాపు యాజమాని పట్టించుకోవడం లేదు. ఫార్మసిస్టుల పేరిట అనుమతులు తీసుకొని ఫార్మసిస్టు లేకుండానే షాపులను నిర్వహిస్తున్నారు. అధిక ధరలను మందులను విక్రయిస్తూ తమ దందాను సాఫీగా కొనసాగిస్తున్నారు. వైద్యులు రాసిన మందులు ఇవ్వకుండా మెడికల్ షాపుల యజమానులు అధిక లాభాల కోసం అదే ఫార్ములాతో ఉన్న మరో కంపెనీ చెందిన మందులను విక్రయిస్తున్నారు.

## ప్రజాజ్యోతి కథనానికి
# స్పందించిన కలెక్టర్



- రెండు మండలాల సరిహద్దులో అక్రమ ఇసుక రవాణా
- అక్రమ ఇసుక రవాణా కి ఎవరు చర్యలు తీసుకోవాలో అర్థం కానిస్థితిలో రెండు మండలాల అధికారులు
- అక్రమ ఇసుక రవాణాకి రెండు మండలాల సరిహద్దులే నిదర్శనం




2 లో..

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి
- రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు
- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో

జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలు పై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహాన్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు



మిగతా 2 లో...

## ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన కలెక్టర్

**కోరుట్ల, నవంబర్ 2, ప్రజాజ్యోతి**

ప్రజాజ్యోతి కథనానికి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పందించారు. కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో అక్రమంగా ఇసుకను తోడేస్తున్న ఇసుకసురులు అనే శీర్షికన ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురితం కాగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ స్పందించి సంబంధిత అధికారులకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించగా మైనింగ్ రెవెన్యూ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు నాగులపేట గ్రామానికి వెళ్లి ఒక ట్రాక్టర్ని సీజ్ చేసి వాగు పరివాహక ప్రాంతాలకు వాహనాలు వెళ్లకుండా కందకాన్ని కొట్టారు. డంపులుగా ఏర్పాటు చేసిన ఇసుకకి చర్యలు తీసుకుంటారని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా కోరుట్ల కథలాపూర్ మండలాల సరిహద్దు ప్రాంతం అవడంతో రెండు మండలాల అధికారులు ఒకేసారి నాగులపేట గ్రామానికి రావడంతో అక్కడున్న ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఓ పక్క ఇసుక సురులు సృష్టిస్తున్న భీభస్తాలను చూస్తున్న ప్రజలకి అధికారుల చర్యలు పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చినట్లే తెలుస్తోంది. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని వాగు పరివాహక ప్రాంతాలలో ఇసుక రీచ్ ఏర్పాటు చేస్తే ఇసుకసురుల ఆగడానికి పూర్తిగా అడ్డుకట్ట వేసినట్లుగా అవుతుందని పలువురు బహిరంగం గానే మాట్లాడారు. భావితరాల భవిష్యత్తుకై ఇసుక తోడేళ్ల ఆగడానికి అడ్డుకట్ట వేసే విధంగా ఇసుక రీచ్ ని ఏర్పాటు చేసి నాగులపేట గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూడాల్సిందే.

**– సరిహద్దులో తలెత్తిన సమస్య**

కోరుట్ల మండలంలోని నాగులపేట గ్రామంలో ఇసుకను అక్రమంగా తోడేస్తున్నారు అనే శీర్షికన ప్రజాజ్యోతి కథనంలో ప్రచురితం కాగా సరిహద్దు తమది కాదని కోరుట్లకు సంబంధించిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరించడంతో మైనింగ్ అధికారులు కథలాపూర్ రెవెన్యూ అలాగే పోలీస్ శాఖ అధికారులను పిలిపించుకుని చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. తమకు సంబంధించిన పరిధి అయినప్పటికీ ఏ అధికారి ఎలాంటి చర్యలు తీసుకోవాలో అనే సతమతంలో రెండు మండలాల అధికారులు ఎవరు చర్యలు తీసుకోవాలో అనే సందిగ్ధంలో పడిపోయారు. అక్కడే ఉన్న మైనింగ్ అధికారులు చర్యలు చేపట్టి తీసుకోవాల్సిన చర్యలను వివరించడంతో రెండో మండలాల అధికారులకు సమాధానం దొరికినట్లుగానే అనిపించింది. కానీ ఒక మండల పరిధిలో ఇసుక రవాణా నిర్వహించి మరో మండల పరిధికి సంబంధిత అధికారులకి చర్యలు విధించేలా మైనింగ్ అధికారులు అప్పజెప్పిన బాధ్యతలు గ్రామస్తులని ఆశ్చర్యానికి గురిచేసాయి.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామగ్రి యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డు, సన్న రకం ధాన్యం కేంద్రాలను వేరువేరుగా ఏర్పాటు చేసి వేరువేరుగా స్టోరేజ్ చేయాలన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరిట ధాన్యం కోతలు విధించవద్దని.. కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. కరీంనగర్ జిల్లా నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. ప్రభుత్వం జారీ చేసిన జీవో 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 303 కేంద్రాలకు రైతులు సుమారు 22,600 క్వింటాళ్ల పంటను తీసుకొచ్చారని అన్నారు. 28 కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లు పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొదట చిగురుమామిడి మండలంలో మూడు, రేణిగుంటలో ఒక కేంద్రం ప్రారంభించామన్నారు. ఎప్పటికప్పుడు మండల స్పెషల్ అధికారులు, సివిల్ సప్లై అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి డీఎం రజనీకాంత్, డీఎస్ఓ నర్సింగారావు, డీసీఓ రామానుజాచారి తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా మెడి"కిల్" దందా...

**హుజురాబాద్, నవంబర్ 2, ప్రజాజ్యోతి:** రోగం నయం అయ్యేందుకు మందులను వాడితే రోగం నయమవుడం మాట అటు ఉంచితే కొత్త రోగాల బారిన పడాల్సి వస్తుంది. కాలం చెల్లిన, శాంపిల్స్ మందులను విక్రయించడం వల్ల ప్రజలు అనారోగ్యాల బారిన పడిన సంఘటనలు కోకొల్లలు. హుజూరాబాద్ పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాపులు నిర్వహిస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. మెడికల్ షాపు నిర్వహణ కోసం కచ్చితంగా ఫార్మసిస్టు ఉండాలని నిబంధన ఉన్నప్పటికి ఏ ఒక్క షాపు యాజమాని పట్టించుకోవడం లేదు. ఫార్మసిస్టుల పేరిట అనుమతులు తీసుకొని ఫార్మసిస్టు లేకుండానే షాపులను నిర్వహిస్తున్నారు. అధిక ధరలను మందులను విక్రయిస్తూ తమ దందాను సాఫీగా కొనసాగిస్తున్నారు. వైద్యులు రాసిన మందులు ఇవ్వకుండా మెడికల్ షాపుల యజమానులు అధిక లాభాల కోసం అదే ఫార్మూలాతో ఉన్న మరో కంపెనీ చెందిన మందులను విక్రయిస్తున్నారు. దీనివల్ల రోగాలు నయం కాకపోగా మరిన్ని అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయి. ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించరాదని నిబంధన ఉన్నప్పటికీ తమకేమి పట్టన్నట్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ మందులను విక్రయిస్తున్నారు. గతంలో హుజూరాబాద్ పట్టణానికి చెందిన ఓ వ్యక్తి పట్టణంలోని మెడికల్ షాపులో షాంపిల్ మందులను విక్రయిస్తున్నారని డ్రగ్ ఇన్స్పెక్టరు పిర్యాదు చేయగా యజమానుల వద్ద నుండి నజరానా తీసుకొని తూతూ మంత్రంగా విచారణ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అదికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

**– పుట్టగొడుగుల్లా మెడికల్ దుకాణాలు**

హుజరాబాద్ పట్టణంలో 10 వరకు మెడికల్ షాపులు మాత్రమే ఉండేవి. ప్రస్తుతం పట్టణంలో సుమారు 30కి పైగా మెడికల్ షాపులు ఉన్నాయి. ధనార్జనే ధ్యేయంగా మెడికల్ షాపుల యాజమానులు వారి ఇష్టానుసారంగా వ్యవహిస్తూ అధిక ధరలకు మందులను విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా ఫార్మా కంపెనీలతో కుమ్మక్కై నకిలీ మందులను సైతం విక్రయిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మెడికల్ షాపులపై తనిఖీలు నిర్వహించాలి.

**– పట్టించుకోని అధికారులు**

మెడికల్ షాపుల నిర్వహణపై నిఘా పెట్టి నిబంధనలకు విరుద్ధంగా వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతోనే వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలోని. సగానికి పైగా మెడికల్ షాపుల్లో ఫార్మసిస్టులు లేకుండా దుకాణాల నిర్వహణ కొనసాగిస్తున్నారని సమాచారం. ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**– అధిక ధరలకు జనరిక్ మందుల విక్రయాలు**

నిరుపేద ప్రజలకు నాణ్యమైన మందులను తక్కువ ధరకు విక్రయించేందుకు ప్రభుత్వాలు జనరిక్ మందులను అందుబాటులోకి తెచ్చినప్పటికీ ఆ మందులను సైతం మెడికల్ షాప్ ల యజమానులు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. అలాగే శాంపిల్స్, కాలం చెల్లిన మందులను సైతం విక్రయిస్తున్న అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న మెడికల్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### అధికారులు చర్యలు తీసుకోవాలి



**– ఏఐఎస్ బి కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కొలుగూరి సూర్యకిరణ్**

నిబంధనలను విస్మరిస్తూ ఇస్టానుసారంగా మెడికల్ షాపులను నిర్వహిస్తున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మెడికల్ మాఫియాకు అడ్డుకట్ట వేయాలి. ప్రతి మెడికల్ షాప్ లో ఫార్మసిస్టును నియమించుకొని మందుల క్రయవిక్రయాలు జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.

### ఫార్మసిస్టులను నియమించే విధంగా చర్యలు చేపట్టాలి



**– తునికి సమ్మయ్య, ప్రజాసంఘాల నాయకులు**

ప్రతి మెడికల్ షాప్ లో కచ్చితంగా ఫార్మసిస్టు ను నియమించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. మెడికల్ షాప్ నిర్వాహకులు నిబంధనలు పట్టించుకోకుండా ఇస్టానుసారంగా క్రయవిక్రయాలు చేపడుతున్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి.

# ఉద్యోగులకు యోగా శిక్షణ

**యోగాతో సార్వత్రిక శక్తి, ఆధ్యాత్మిక జ్ఞానం... కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి**

**ఉత్సాహంగా జిల్లాస్థాయి యోగా పోటీలు**



**ప్రజాజ్యోతి, కరీంనగర్ బ్యూరో:** అలసటను దూరం చేస్తూ మానసిక దృఢత్వాన్ని అందిస్తూ, నిత్య నూతన ఉత్సాహాన్నిచ్చే యోగలో జిల్లాలోని ఉద్యోగస్తులకు ప్రత్యేకంగా శిక్షణ వచ్చే నూతన సంవత్సరం నుండి నిర్వహించనున్నట్లు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. జిల్లా క్రీడలు యువజన శాఖ, యోగా అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం జరిగిన జిల్లా స్థాయి ఆహ్వానిత యోగాసనా పోటీల కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. మన పూర్వీకులు అందించిన వారసత్వ సంపద అయిన యోగాతో కేవలం ఆధ్యాత్మిక జ్ఞానమే కాకుండా సార్వత్రిక శక్తి అలవర్చుకునే అవకాశం ఉందని నేటి సమాజంలో వయసుకు అనుగుణంగా ఇష్టమైన క్రీడల్లో పాల్గొనడం, యోగా చేయడం తప్పనిసరి అన్నారు. తనకు యోగా అంటే అమిత అభిమానమని అవకాశం ఉంటే క్రీడాకారిణీగా, కనీసం జట్టుకు మేనేజర్ గానైనా జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని ఉందని అభిలాషించారు. 30 ఏళ్ళ వయసు వచ్చేవరకు జీవితంలో ఏమి చేయాలేదో, ఏమి చేయలో యోగా చెబుతుందన్నారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయిలో జిల్లాకు చెందిన దీపక్ కు స్వర్ణ పథకం సాధించిన స్ఫూర్తితో జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలన్నారు అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ నవ్వడం కూడా యోగా లో ఒక భాగమని తెలిపారు, కరోనా సమయంలో యోగా చేయడం వలన చాలామంది ఆరోగ్యాన్ని పరిరక్షించుకున్నారని మరో అతిథి అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్ అన్నారు. జిల్లా యోగ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ క్రీడాకారులకు ఎక్కువ పోటీల్లో పాల్గొంటే తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకునే అవకాశం ఉందన్నారు. అనంతరం జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ స్వర్ణ పతక విజేత దీపక్ ను ఘనంగా సన్మానించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 300 మంది ఉద్యోగస్తులు క్రీడాకారులు 8-17, 17-21, 21-30, 30-50, 50+ వయసు విభాగాపు పోటీల్లో పాల్గొన్నారు. సమావేశానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు ఆహుతుల్ని విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ పోటీలో విజేతలకు కలెక్టర్ జ్ఞాపికలతో పాటు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.



**ఆకట్టుకున్న కలెక్టర్ తల్లి**

ఆమె కరీంనగర్ జిల్లా కలెక్టర్ మాతృమూర్తి ప్రవ మయి ఆచార్య యోగ పై ఉన్నమక్కువతో ఓ సాధారణ క్రీడాకారిణిగా పోటీలో పాల్గొంది. నిత్యం తాను వేస్తున్న ఆసనాలను పోటీల సందర్భంగా తనలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించే వేదిక దొరికిందని అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అద్వితీయ ప్రతిభ కనబరుస్తూ ఏకంగా రజత పతకాన్ని కైవసం చేసుకోవడమేగాక తన కూతురు కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి చేతుల మీదుగా జ్ఞాపిక తీసుకోవడం సర్వత్ర ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి సుధాకర్, జిల్లా క్రీడలు యువజన అధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ కుమార్ నెహ్రూ యువకేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్నకృష్ణ ప్రధాన కార్యదర్శి ఎన్. సిద్ధారెడ్డి, తెలంగాణ జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి. జనార్ధన్ రెడ్డి, కోచ్ లు వి కిష్టయ్య రామకృష్ణ, మల్లేశ్వరి, ఉప్పాల శ్రీనివాస్ ఆనంద్ కిషోర్ బి సుష్మ ప్రశాంత్ కోటేశ్వరరావు ప్రవీణ వ్యాయామ ఉపాధ్యాయులు సమ్మయ్య శ్రీనివాస్ నారాయణ ఉపాధ్యాయులు సహ క్రీడాకారులు పాల్గొన్నారు.

# మినిమం బేసిక్ శాలరీ అమలుకు కృషిచేస్తా

**నన్ను గెలిపించండి – మీరు గెలవండి – పట్టభద్రులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా**

**ప్రతి పట్టభద్రుడు నవంబర్ 06లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలి**

**కామారెడ్డి లో పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలల ఏర్పాటుకు కృషి..**

**ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా అల్ఫోర్స్ అధినేత విస్తృత ప్రచారం..**





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులతో పాటు వారికి ( మినిమం బేసిక్ సాలరీ ) కనీస వేతనం అమలుకు కృషి చేస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డా వి. నరేందర్ రెడ్డి వెల్లడించారు.శనివారం ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో పలు ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పట్టభద్రులతో సమావేశం నిర్వహించి తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గత ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిందని సమాన పనికిసమానవేతనంచెల్లించేవిధంగా చర్యలు తీసుకుని కోటి మంది ప్రైవేట్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి వారి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని నన్ను గెలిపించండి,మీరు గెలవండి అని పట్టభద్రులకు పిలుపునిచ్చారు.కామారెడ్డిజిల్లాకేంద్రంలో పాలిటెక్నిక్,ఇంజనీరింగ్ కళాశాలలు లేకపోవడం చాలా బాధాకరమని తానుఎమ్మెల్సీగాగెలిస్తే పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కళాశాలలు నెలకొల్పుతానని హామీ ఇచ్చారు.రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న నిరుద్యోగ సమస్యను రూపుమాపుతానని.ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాల భర్తీకి పట్టభద్రులకు అండగా ఉంటానని అన్నారు.ప్రైవేటు డిగ్రీ,పీజీకళాశాలయాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలు విడుదల గాక చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి పరిష్కరిస్తానని అన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

**– జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**

**– ప్రభుత్వాస్పత్రిలో పండ్లు పంపిణి చేసిన జయపాల్ రెడ్డి సరిత**





**హుజూరాబాద్, నవంబర్ 2, ప్రజా జ్యోతి :**

హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు, సింగాపూర్ మాజీ ఎంపీటీసీ గుడిపాటి జయపాల్ రెడ్డి సరితల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన 34 కిలోల జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి బల్మూరి వెంకట్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించగా పలువురు యువకులు,కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తాన్నిదానం చేశారు. అనంతరం జయపాల్ రెడ్డి సరితలు మాట్లాడుతూ...విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎన్ఎస్ఈయుఐ పక్షాన పోరాడుతూ ఎన్ఎస్ యుఐ నాయకులు, రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుతం ఎమ్మెల్సీగా అంచలంచెలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో బల్మూరి వెంకట్ మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. ఇలాగే ప్రజలకు సేవలందిస్తూ భవిష్యత్ లో ఉన్నత పదవులు పొందాలని, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన యువకులను, కార్యకర్తలను అభినందిస్తూ మనం ఇచ్చే రక్తం ఆపదలో ఉన్న ఇతరుల ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో సుమారు 60 మంది రోగులకు,డయాలసిస్ పేషెంట్లకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, చెల్పూర్ మాజీ సర్పంచ్ పోలంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జమ్మికుంట అధ్యక్షులు కసుబోసుల వెంకన్న, మండల అధ్యక్షులు రాజేశ్వర్ రావు, జేఏసి నాయకులు వెల్పుల రత్నం, వెల్పుల ప్రభాకర్, ప్రజా సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాస్టిన్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రామంచలో సభ

**★ ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర నాయకులు...**

**★ మాస్టిన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దర్శనం శంకర్..**



**చిగురుమామిడి నవంబర్ 02:(ప్రజాజ్యోతి)**

తెలంగాణ మాస్టిన్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 3న ఆదివారం 12గంటలకు చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని మాస్టిన్ కాలనీలో సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు దర్శనం శంకర్ తెలిపారు.శనివారం గ్రామంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణమాస్టిన్హక్కులపోరాటసమితిరాష్ట్రకన్వీనర్ నాగిళ్ల నరసయ్య,రాష్ట్ర అధ్యక్షులు బుద్దుల గంగ నరసయ్య,నాకెళ్ళ బాబురావు,బుద్దుల రమేష్,నాగిళ్ల కిష్టయ్యలు సమావేశానికిహాజరవుతున్నట్టు తెలిపారు.ఈ సమావేశానికి మాస్టిన్ కులస్తులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయలని కోరారు.ఈ సమావేశంలో నరసింహ,రాజమౌళి,సంపత్,పెద్ద సారయ్య,అంజయ్య, చందు,నల్లగొండ స్వామిలు ఉన్నారు.

## ఘనంగా బల్మూరు వెంకట జన్మదిన వేడుకలు



**వీణవంక నవంబర్ 02:(ప్రజాజ్యోతి )**

వీణవంక మండల కేంద్రంలో ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ బల్మూరి వెంకట్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీని బలోపేతానికి ఎంతగానో కృషి చేశారని ఆయన నుండు నూరేళ్ళు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆరోగ్యంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలోగంగాడి రాజిరెడ్డి, మందల అనిల్ రెడ్డి,శీలం సురేందర్ రెడ్డి,నల్లగోని వీరయ్య ,గుట్టం సమ్మిరెడ్డి,పినరెడ్డి గోపాలరెడ్డి,అల్లం రవి, మందల గట్టయ్య,అన్వర్ పాషా,తాటికంటి తిరుపతి యాదగిరి,మోహన్ రెడ్డి,వెంకన్న,కండేమహేందర్,గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి మహిళా సంఘ భవనానికి సీలింగ్ ఫ్యాన్ల వితరణ



**ప్రజాజ్యోతి కరీంనగర్ రూరల్:**

కరీంనగర్ మండలం ఇరుకుల్ల గ్రామంలో స్వశక్తి మహిళా సంఘ భవనానికి కీర్తిశేషులు ముత్యం లక్ష్మి , ముత్యం వీరయ్య గౌడ్ ల జ్ఞాపకార్థం వారి కుమారుడు ఇరుకుల్ల మాజీ ఉపసర్పంచ్ ముత్యం శంకర్ గౌడ్ 6 సీలింగ్ ఫ్యాన్లు కొనివ్వడం జరిగింది. ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి మమ్మల్ని ఎంతో ఉన్నత విద్య చదివించి ఉన్నత స్థానానికి తీసుకురావడం వల్ల మేము ఈరోజు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వారి కష్టార్జితంతోనే మేము నేడు ఈ స్థాయిలోకి వెళ్ళామని వారి ఆశీస్సులు మాకు ఎల్లవేళలా ఉండాలనిఅన్నారు. ప్రతి ఒక్కరు పిల్లలకు విద్యాబుద్ధులు క్రమశిక్షణ నేర్పి ఉన్నత స్థానాలకు ఎదిగే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సి ఏ పావని, గ్రామ సంఘం కార్యదర్శి పుష్పలత గ్రామ అన్ని మహిళా సంఘాలఅధ్యక్షులు, సభ్యులు సంతోషం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:**

హుజరాబాద్ కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు కరీంనగర్ పట్టణంలోని సప్తగిరి కాలనీ, కేజీబీవీ సప్తగిరి కాలనీ,ధన్గర్ వాడి,మంకమ్మతోట గర్ల్స్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న 173 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ (రిటైర్డ్ టీచర్ )ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దత్తత ఉత్తర్వులు జారీ



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

కరీంనగర్ బాలసదనంకు చెందిన 10 సంవత్సరాల బాలికను కరీంనగర్ జిల్లాకు చెందిన దంపతులకు గత ఆగస్టులో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖఆధ్వర్యంలో ఇచ్చారు.అందుకుసంబంధించినదత్తతఉత్తర్వులనుజిల్లా కలెక్టర్ పమేలా సత్పతి క్యాంప్ ఆఫీస్ లో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాలిక చదువు, తల్లీ తండ్రులతో ఉన్న అనుబంధం గురించి అడిగి తెలుసుకున్నారు. పిల్లలు లేని దంపతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం దత్తత తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీసీపీవో దుర్ధన పర్వీన్, పిఓ ఎన్ఐసీ తిరుపతి, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటు నమోదు గడువు పెంచాలి

### ఎం.ఎల్.సి. అభ్యర్థి దయాల ఓంప్రసాద్

ప్రజాజ్యోతి కరీంనగర్ టౌన్:



పట్టభద్రుల ఓటు నమోదు గడువు పెంచాలని ఎం.ఎల్.సి. అభ్యర్థి, తెలంగాణ గ్రాడ్యుయేషన్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, సైకాలజిస్ట్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాల ఓంప్రసాద్ అన్నారు.చాలా మంది అర్హులైన వారు పట్టభద్రులుగా ఓటు నమోదు చేసుకోలేదని, ఓటరు నమోదు గడువు పెంచినట్లయితే చాలామందికి అవకాశం లభిస్తుందని, ఈ అవకాశాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకుంటారని అన్నారు.ఈ విషయమై తెలంగాణా చీఫ్ ఎలక్షన్ కమీషనర్ కు కూడా వినతి పత్రం పంపుతున్నట్లు ఓంప్రసాద్ తెలిపారు.

# ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోగలరు

### బి.ఆర్. ఎస్.వై నేత..



మెట్ పల్లి, ప్రజా జ్యోతి, నవంబర్ 01:

ఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదు ప్రక్రియను పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలని కోరుట్ల నియోజకవర్గ బి.ఆర్.ఎస్.వై నేత ఓజ్జల శ్రీనివాస్ పేర్కొన్నారు, శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ఉమేష్ మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కటింగ్ పెడితే కాల్ చేయండి

### నాకు వ్యాపారాలు లేవు ప్రతిరోజు నియోజకవర్గ అభివృద్ధి కొరకు పని చేస్తా

### చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్ నవంబర్ 2 (ప్రజా జ్యోతి)

నాకు వ్యాపారాలు ప్రతిరోజు నియోజకవర్గ అభివృద్ధి కొరకు పని చేస్తా ధాన్యం కొనుగోలు సెంటర్లో కటింగ్ పెడితే కాల్ చేయండి అంటూ ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు శనివారం సుల్తానాబాద్ మండలంలోని నరసయ్యపల్లి, బొంతకుంటపల్లి, గర్రెపల్లి, భూపతిపూర్, ఐతరాజ్ పల్లి, దుబ్బపల్లి గ్రామాల్లో సింగిల్ విండో, ఐకెపి ల ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ కాదా అని ఆయన విమర్శించారు.ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు కొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఇలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది చేసేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునాముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు మండల అధ్యక్షులు చిలుక సతీష్, జానీ, తిరుమల్ రావు, రాజేశ్వర్ రావు, సందీప్ ,అనుష, తిరుపతి, భక్కయ, వెంకట రమణ రావు, రాజిరెడ్డి, వెంకన్న, రాజు, రమేష్, అశోక్ రెడ్డి, రాజిరెడ్డి మరియు ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ నిర్మూలనే లక్ష్యం

### ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్.రావు



ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:

దేశంలో పేదరికంతో పాటు నిరుద్యోగ సమస్య తీవ్రంగా మారిందని, ఎమ్మెల్సీగా నన్ను గెలిపిస్తే నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ బి.ఎన్ రావు అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని మైత్రి హోటల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో లో ఆయన మాట్లాడారు. దేశంలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు పాలకులు సరైన విధంగా చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని విధంగా మన దేశంలో మానవ వనరులు ఉన్నాయని తెలిపారు. కానీ అభివృద్ధి మాత్రం లేదని తెలిపారు. దానికి కారణం సరైన విధంగా విద్యా వ్యవస్థ లేకపోవడం, స్కిల్ డెవలప్మెంట్ ను ప్రోత్సహించకపోవడమే కారణమని తెలిపారు. ప్రభుత్వ రంగంలో వేలల్లో ఉద్యోగాలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ వంటి రంగాలలో ఉద్యోగాలు అనేకం ఉన్నాయని చెబుతున్నప్పటికీ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో శ్రద్ధ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్సీగా నిలబడేందుకు ముఖ్య కారణం కూడా పెద్దల సభలో తన వంతుగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు బలంగా నాపై నమ్మకం ఉంచారని తెలిపారు. అయం ఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి కిషన్, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ బి ఎన్ రావు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేయడం సంతోషకరమని తెలిపారు. డాక్టర్ల నుంచి ఇప్పటివరకు ఎవరు ఎమ్మెల్సీగా బరిలో నిలబడలేదని, మొదటిసారిగా బి.ఎన్.రావు రావడం అభినందనీయమని వివరించారు. సమస్యల పరిష్కారానికి తన వంతుగా పోరాటం చేయడంలో ఎప్పుడు ముందుంటారని చెప్పారు. ఇప్పటికీ బి ఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నారని, ఇలాంటి వ్యక్తికి పార్టీనుంచి టికెట్ ఇస్తే బాగుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మేనిఫెస్టో ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క

# ఆరోగ్యం కోలుకోవాలని ప్రత్యేక పూజలు

మల్లాపూర్ నవంబర్ 02,ప్రజాజ్యోతి:



కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కొమిరెడ్డి జ్యోతక్క ఆరోగ్యం తొందరగా కోలుకోవాలని కార్తీక మాసం మొదటి శనివారం మండలకేంద్రంలోని వెంకటేశ్వర స్వామి గుడిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేద పంతుళ్ళ తో అర్చన ఆరోగ్య పూజ వెంకటేశ్వర పూజ చేసి కొబ్బరికయలు కొట్టి స్వామివారికి కొబ్బరి నీళ్లు ఆవు పాలతో అభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కొమిరెడ్డి రాములు అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోయిని హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కాటుకం గంగారెడ్డి, యూత్ ఇంచార్జ్ జావిడి రాజారెడ్డి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలివేలి శ్రీనివాస్, నుతిపెల్లి ధర్మరాజ్, సాయిలు, గంగరాజం, సాంగ సందీప్ యాదవ్, వర్ధన్ పాల్గొన్నారు.

# ప్రైవేటు ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా

### భవిష్యత్ తరాలు తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు రూ 10 లక్షల బీమా కల్పిస్తా

### ఇండిపెండెంట్ గా పోటీలో ఉన్నా..

### . అన్ని రాజకీయ పార్టీల నుంచీ లభిస్తున్న మద్దతు

### పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

### ఉట్నూరు డివిజన్లోని మండలాల్లో పర్యటన





**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

ప్రమాదంలో మరణించిన రైతుకు రూ 5 లక్షల బీమా, ఏడు లక్షల బీమా ఇస్తున్న ప్రభుత్వం భావితరాలను తీర్చిదిద్దే ప్రైవేటు ఉపాధ్యాయులకు మాత్రం ఏమి చేయడం లేదని, తాను ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థల ఉపాధ్యాయ అధ్యాపకులకు రూ 10 లక్షల బీమా కల్పిస్తానాని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు తెలిపారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ ఓటు హక్కు పై అవగాహన కల్పిస్తూ ఉట్నూర్ డివిజన్లోని పలు మండలాల్లో పర్యటించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ ట్రస్మా సంఘము తనను ఏకగ్రీవంగా బలపరిచి ఆదిలాబాద్ నిజాంబాద్ మెదక్ కరీంనగర్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చారని తెలిపారు. తాను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదని, అయినప్పటికీ తనకు అన్ని రాజకీయ పార్టీల మద్దతు ఉందని తెలిపారు. పట్టభద్రులంతా నవంబర్ ఆరవ తేదీలోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. 22 సంవత్సరాలుగా ట్రస్మా ఫౌండర్ సభ్యుడిగా అధ్యక్షుడిగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలకు ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించడంలో ముందున్నట్లు తెలిపారు. నాలుగు ఉమ్మడి జిల్లాలోని పట్టభద్రుల సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ ఎమ్మెల్సీ నియోజకవర్గం పరిధిలోని ఉమ్మడి 4 జిల్లాలు... 13 జిల్లలు గా ఏర్పడ్డయని తెలిపారు. రాష్ట్ర ట్రస్మా మాజీ అధ్యక్షులు గా రాష్ట్రం అంతట 600 మండలాలు తిరిగి సమస్య పైన అవగాహన కలిగిన వ్యక్తి గా, వాటిని పరిష్కరించిన తనకు ఉందని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కరోనా సమయంలో నెలకు 25 కిలోల సన్నబియ్యం, రూ. 2వేలు అప్పుడున్న కేసీఆర్ ప్రభుత్వ పెద్దలను ఒప్పించి రాష్ట్రంలోని 2,25,100 మంది ప్రైవేటు ఉపాధ్యాయులకు అందించేలా కృషి చేశానని వివరించారు. ప్రభుత్వం వసూలు చేస్తున్న విద్యా సెస్సు ఇప్పటి వరకే కేంద్ర ప్రభుత్వ వద్ద కోట్లాది రూపాయలు వృధాగా ఉందని, ఆ నిధుల్లో నుంచి ప్రైవేటు ఉపాధ్యాయులు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలపై పోరాటం చేసి, తమ వెన్నంటి ఉండే తనకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి నన్ను గెలిపించాలని ఆయన అన్నారు ఆయన వెంట ట్రస్మా ఉట్నూర్ డివిజన్ ప్రెసిడెంట్ గొర్రెల నాగన్న , ప్రధాన కార్యదర్శి MD షబ్బీర్, కోశాధికారి టి. రాము , ట్రస్మా రాష్ట్ర సభ్యులు బి. రాజేశ్వర్, రంగినేని పవన్ రావు, ట్రాస్మా జిల్లా అధ్యక్షులు వి ఆదినాథ్ సెక్రటరీ, దేవేంద్ర పరస్కర్ ట్రెజరర్ , స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, కొత్త సతీష్ రెడ్డి ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ అంజిత్ రావు, ట్రస్మా సభ్యులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బీజేపీ సభ్యత్వం స్వీకరించిన మండల ప్రజలకు ధన్యవాదాలు

### బీజేపీ మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్

**చిగురుమామిడి నవంబర్ 2(ప్రజాజ్యోతి )**



చిగురుమామిడి మండల పార్టి కార్యాలయం లో ఇప్పటి వరకు మండలంలో అయినా బీజేపీ సభ్యత్వల పై ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ముఖ్యంగా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో నడిపిస్తున్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారిని, పార్టీ పట్ల అభిమానం చిగురుమామిడి మండలం లో ఇప్పటి వరకు బీజేపీ సభ్యత్వాలు నాలుగు వేలు పూర్తికవడం చాలా సంతోషం ఈ సందర్భంగా మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నం. రాబోయే కాలంలో గౌరవ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ గారి ద్వారా చిగురుమామిడి మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుంది కావున ప్రజలు అందరూ బీజేపీ కి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చిగురుమామిడి మండలంలో వడ్లకొనుగోలు కేంద్రాలు ప్రారంభించినా ధాన్యం సేకరించడం నిర్లక్ష్యం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం తక్షణమే అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని ప్రజల వైపున భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం. తక్షణమే ధాన్యం సేకరించకపోతే రైతలందరిని ఏకం చేసే బీజేపీ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు గర్దస్ సతీష్, విశ్వకర్మ సెల్ మండల అధ్యక్షులు గోళ్లపల్లి సదాచరి, పృమకూర చంద్రశేఖర్ రెడ్డి, బరిగేల మోహన్, మూదిగిరి రాజు, రాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర సహాయ హోంమంత్రి పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### బిజెపి మండల అధ్యక్షులు మెర్గు అంజాగౌడ్

**ముస్తాబాద్ నవంబర్ 2(ప్రజాజ్యోతి )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో బిజెపి మండల అధ్యక్షుడు మెరుగు అంజాగౌడ్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై అభివృద్ధి చేయడం లేదని అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు అని, పార్లమెంట్ పరిధిలో దాదాపు 20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు ప్రారంభించారని, మీరు చెప్తే అభివృద్ధి చేసే పరిస్థితుల్లో మేము లేమని కేంద్రంలో ఉన్న మా ప్రభుత్వం ప్రజలకు ఎప్పుడు ఏమి అవసరం ఉన్నదో వారి సౌకర్యార్థం ఎంత పని చేయాలో అంత పని చేయడానికి కేంద్ర ప్రభుత్వం అండతో బండి సంజయ్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రెండవ సారి కరీంనగర్ ఎంపీగా గెలవగానే ఎంపీ నిధుల నుండి కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజల సంక్షేమం కోసం నిధులు మంజూరు చేశారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజలకు మీరు గెలిచినప్పుడు అభివృద్ధి చేసి ఉంటే రెండు దపాలుగా మీకెందుకు అవకాశం ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మెర్గు అంజాగౌడ్, ప్రధాన కార్యదర్శి బాద నరేష్, నాయకులు తిరుపతి యాదవ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్టేట్ జీఎంగా పదోన్నతి పొందిన నలజాల రాధాకృష్ణ



**రామగిరి, నవంబర్ 02 (ప్రజాజ్యోతి ):**

ఆర్జీ-3 లోని ఓసిపి-1 పీఓగా విధులు నిర్వహిస్తున్న నలజాల రాధాకృష్ణ రాధాకృష్ణ ఎస్టేట్ జీఎంగా పదోన్నతి పొందారు. సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ గా ఓసిపి-1 లో విధులు నిర్వహిస్తున్న రాధాకృష్ణ సింగరేణి జూబ్లీ వేడుకల్లో ఉత్తమ మైన్ అవార్డు నీ సాధించారు. జయంగా పదోన్నతి పొందిన రాధాకృష్ణను, సింగరేణి కాలేజెస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శనివారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**మల్లాపూర్ నవంబర్ 02, ప్రజాజ్యోతి**

మల్లాపూర్ మండల ప్రజాపరిషత్ కార్యలయంలో మండలనికి సంబంధించిన 41 మందికి 1,192,500/- పదకొండు లక్షల తొంభై రెండువేల ఐదు వందల రూపాయల విలువగల 41 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ కాటిపల్లి సరోజన-ఆది రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముద్దం శరత్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, మేకల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కూడళ్ళ నిర్వహణను పరిశీలించిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:**

కూడళ్ళలో లైటింగ్ గాని ఫౌంటైన్‌లు గాని ఎందుకు పని చేస్తలేవు అని కాంట్రాక్టర్ మరియు అధికారులతో కలిసి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇందిరా చౌక్ వద్ద పరిశీలించారు. నిర్వహణ బాధ్యత రెండు సంవత్సరాలు కాంట్రాక్టర్ దే అయినప్పటికీ ఎందుకు ఏవీ పని చేస్తలేవనీ నరేందర్ రెడ్డి కాంట్రాక్టర్ ను అడిగారు. ఇంకా బిల్లు రావలసింది ఉంది అని కాంట్రాక్టర్ పేర్కొనగా అవసరమైన మేరకు అధికారులు పరిశీలిస్తారు కానీ ముందు వెంటనే అన్ని మరమ్మతులు చేపించాలని సుడా చైర్మన్ పేర్కొన్నారు. వారం లోగా మరమ్మతులు చేపించి పని చేసే విధంగా చేస్తానని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు. ఈఈ యాదగిరి, శ్రవణ్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు పెద్దిగారి తిరుపతి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కీర్తి కుమార్, మాసూం ఖాన్, అస్తపురం రమేష్, మారుతి రావు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి జన్మదిన వేడుకలు

### పేద ప్రజలకు మహా అన్నదానం

### నేటి యువతకు ఆదర్శం బల్మూరి వెంకట్

### కాంగ్రెస్ ఓబీసీ నేత తంగెళ్ల కృష్ణమోహన్





**జమ్మికుంట, నవంబర్ 2,ప్రజాజ్యోతి :**

జమ్మికుంట పట్టణంలో శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను ఓబీసీ నేత తంగేళ్ల కృష్ణమోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పద్మశాలి వాడలో గల సుభచంద్రబోస్ విగ్రహం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ, విద్యార్థి సంఘం నాయకుడిగా పనిచేస్తూ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసి విద్యార్థుల సంక్షేమ కోసం పని చేసిన యువ నాయకుడు బల్మూరి వెంకట్ అని ఆయన అన్నారు. ఎక్కడ సమస్య ఉన్న అక్కడ తాను ఉండి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడంలో బల్మూరి వెంకట్ కు సాటి ఎవరూ లేరని ఆయన అన్నారు. రాష్ట్రంలో పది సంవత్సరాలు టిఆర్ఎస్ పాలనలో జరిగినా అన్యాయాలను ఎండగట్టి ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభం తేవడానికి తన వంతు ప్రయత్నం చేసిన యువ నాయకుడు వెంకట్ అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుంది అనడానికి నిదర్శనం ఎమ్మెల్సీ బల్మూరి అని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు మంచి భవిష్యత్తు ఉంటుందని పార్టీని నమ్ముకున్న వారికి మంచి రోజులు వస్తాయని ఆయన తెలిపారు. అనంతరం జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ, బల్మూరి వెంకట్ కు మంచి భవిష్యత్తు ఉందని రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటారని పార్టీలో సముచిత స్థానం కల్పించిన అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకులు తంగేళ్ల కృష్ణమోహన్ మాజీ జెడ్పిటిసి అరకాల వీరేశలింగం, కొండ రాజు, ఉడత రమేష్, సంపత్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ని సన్మానించిన మైనారిటీ నాయకులు

### జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ శుక్రొద్దీన్



**జమ్మికుంట,నవంబర్2,ప్రజాజ్యోతి :**

ఇటీవల నూతనంగా నియామకమైన కరీంనగర్ జిల్లా గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గా నియామకమైన సత్తు మల్లేశంను జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ శుక్రుద్దీన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైశాల మాజీ సర్పంచ్ గాదె శంకర్, చొప్పదండి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జక్కుల బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొమ్మట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన అనాధాశ్రమానికి గ్యాస్ స్టవ్ వితరణ




**జమ్మికుంట, నవంబర్ 2,ప్రజాజ్యోతి :**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలోని స్పందన అనాధ ఆశ్రమానికి శ్రీ సత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో గ్యాస్ స్టవ్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి సేవ సమితి కన్వీనర్ గన్ను సతీష్ మాట్లాడుతూ, ఎంతోమంది అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పించి వారి బాగోగులు చూసుకుంటున్న స్పందన అనాధాశ్రమంలో ఉన్నటువంటి గ్యాస్ స్టవ్ రిపేర్ కు వచ్చి పని చేయకపోవడంతో వారు సత్యసాయి సేవా సమితి ట్రస్టు సంప్రదించగా స్పందించిన సమితి సభ్యులు ఆశ్రమానికి గ్యాస్ స్టవ్ ను అందించడం జరిగిందని ఆయన తెలిపారు. శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో స్పందన అనాధశ్రమంలోని పిల్లలందరూ కూడా మంచి భవిష్యత్తు ఉంది ఆ స్వామివారి కృపతో ఉన్నత స్థితికి చేరుకోవాలని వారు కోరుకున్నారు.

# పారిశుధ్య కార్మికులకు బీమా పథకాల పై అవగాహన

### సదస్సు ప్రతి కార్మికుదు భీమా తప్పక చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్






**జమ్మికుంట, నవంబర్ 2,ప్రజాజ్యోతి :**

ప్రతి ఒక్క పారిశుధ్య కార్మికుడు నా కుటుంబ సభ్యుడు, సభ్యురాలే అని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు బీమా పథకాల పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు మనం చేస్తున్న పనికి చిన్నతనంగా ఫీల్ కావద్దని, ప్రతి పారిశుధ్య కార్మికుడు జమ్మికుంట పట్టణానికి కుటుంబ పెద్ద అని ఆయన అన్నారు. మీరు బాగుంటేనే మున్సిపాలిటీ బాగుంటుందన్నారు. మున్సిపాలిటీల్లో తగిన వాహనాలు లేవని అవి తొందర్లోనే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి నెల విధిగా 5 తేది లోపే జీతాలు వస్తున్నాయన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఒక పారిశుధ్య కార్మికుడు మరణిస్తే ఆయన కుటుంబానికి బీమా ఏం లేకపోవడం వల్ల లాభం జరగలేదు. అదే బీమా చేసుకుంటే ఈ రోజు ఆ కుటుంబానికి 2 లక్షల రూపాయలు బీమా నష్ట పరిహారం కింద వచ్చేదన్నారు. కావున ప్రతి కార్మికుడు బీమా విధిగా చేసుకోవాలి. చనిపోయిన కుటుంబానికి అండగా ఉండేందుకు ఈ బీమా పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ యూనిసెఫ్ సభ్యుడు ఫణీంద్ర కుమార్, జిల్లా ప్రాజెక్టు కో ఆర్డినేటర్ కిషన్ స్వామి, కో ఆర్డినేటర్ రవీందర్, మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ మహేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ సదానందం, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మాతంగి నరేష్, జవాన్లు, మున్సిపల్ కార్మికులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గ్యారిమి షరీఫ్ జెండా పండుగ వేడుకలు

**జమ్మికుంట, నవంబర్ 2,ప్రజాజ్యోతి :**





ముస్లింల అతి పవిత్రమైన మాసం రబ్బి ఉల్ సానిలో ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగలలో గ్యారిమి షరీఫ్ కు ప్రత్యేక స్థానం ఉంది...క్రీ॥శ॥ 1078( 1 రంజాన్ 471 హిజ్రి )సంవత్సరంలో ఇరాక్ దేశంలో నిజిలాన్ గ్రామంలో హజ్రత్ అబుసాలెహ్ ముసా సయ్యదా అబుల్ ఖైర్ ఫాతిమా దంపతులకు హజ్రత్ గౌసే ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని రహ్మాతుల్లా అలై అనే కుమారుడు జన్మించాడు. చిన్నతనంలోనే తండ్రి పోగొట్టుకున్న హజ్రత్ గౌసే ఆజమ్ తల్లిసంరక్షణలో పెరిగి అల్లాహ్ సందేశాలు, ఖురాన్ బోధనలను తల్లివద్దే నేర్చుకున్నారు. 18 సం"ల వయసులో ఆధ్యాత్మిక చదువు కోసం ఆ రోజుల్లో చదువుల నిలయంగా పిలువబడే బాగ్దాద్ నగరానికి చేరుకొని బాగ్దాద్ లో విద్యను అభ్యసిస్తూ అల్లాహ్ సందేశాలను ఇస్లాం బోధనలు ఖురాన్ లోని సూక్తులను ప్రజలకు తెలియజేస్తూ తాను నేర్చుకున్న విద్యబుద్ధులను ఇతరులకు బోధిస్తు అల్లాహ్ వద్ద మహబుబె సుభాని గా పిలువబడ్డారు. ఆయన జీవితకాలంలో ప్రదర్శించిన మహిమలు బాధితుల పట్ల చూపిన కరుణ దయ వల్ల ఎందరో సుఖజీవనం గడపగలిగారు...హజ్రత్ గౌసే ఆజమ్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని క్రీ||శ|| 1167(11 రబ్బి ఉల్ సాని 561 హీజ్రీ)లో భగవంతుడిలో లీనమైనారు. ఆయన స్మారకార్థం ప్రతి సంవత్సరం ముస్లింలు జరుపుకునే పండుగే గ్యారీమీ షరీఫ్....గ్యారీమీ షరీఫ్ వేడుకలు సందర్భంగా జమ్మికుంట పట్టణంలో శనివారం రోజున సాయంత్రం ఫాతేహఖ్వాని కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జెండా ఊరేగింపు చేసి హజ్రత్ గౌసే ఆజమ్ దస్తగిర్ రహ్మాతుల్లాహ్ అలై జెండా గద్దె వరకు ముస్లిం యువకులు భక్తి శ్రద్ధలతో అల్లాహ్ కీర్తనలతో పాత వ్యవసాయ మార్కెట్ వెనకాల ఉన్న జెండా గద్దె వద్ద ప్రతిష్ఠించారు...అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముస్లింల మత గురువు మౌలానా మొహమ్మద్ జహీరుల్ ఖాద్రి , మౌలానా నసీర్ ఖురేషి ధార్మిక తేజోమయ ఉపన్యాసం చేసినారు...ఈ కార్యక్రమంలో స్పూర్తి యూత్ కమిటీ పాటు ముస్లిం యువకులు పాల్గొన్నారు.